మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 180 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 30 మే 2026 | పేజీలు : 4




అంచనాలు పెంచుతున్న **పెద్ది**

4



2లో




జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు మద్దతుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు

# జనం మెచ్చిన ఝా..!

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు పెరుగుతున్న మద్దతు

- సోషల్ మీడియా వేదికగా పోస్టులు
- కలెక్టర్ బాధిత సంఘానికి హెచ్చరికలు

జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పనితీరు హాట్ టాపిక్ మారింది. ఆయన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి. అయినా వాటిని పట్టించుకోకుండా కలెక్టర్ తన శైలిలో ముందుకు సాగుతూ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. అయితే ఈ కలెక్టర్ మాకొద్దు అని కొందరు సందీప్ కుమార్ ఝాపై తిరుగుబాటు చేస్తున్న విషయం తెలిసిందే.. కానీ మరో వైపు నిబద్ధతతో పనిచేస్తున్న కలెక్టర్ కాపాడుకోవాలంటూ జనం సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.

## ఫాపం.. అలీ సాబ్!

### 'ఎర్ర' లొల్లిలో 'నల్ల' కోర్టు

- ఎరక్కపోయి ఇరుకున్నాడా..!
- టార్గెట్ కలెక్టర్ సృష్టి కర్త ఎవరు?

మరో సంచికలో..



రౌడీ షీటర్ల పట్ల కఠినంగా

## వ్యవహరించండి

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

3లో



కొనుగోలులో సర్కారు

## విఫలం

- రఘునాథపల్లిలో బీజేపీ ఆందోళన

2లో



# జనం మెచ్చిన ఝా..!

## ముఠా పైరవీలు నడవడం లేదనే..

**జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. ఆయనపై కొందరు ముఠాగా కావాలని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఉన్న కలెక్టర్లపై ఒక్క సారి నోరు మెదపని వారు. పారదర్శక పాలన అందిస్తున్న సందీప్ కుమార్ ఝాపై ఎందుకు మాట్లాడుతున్నారు. వారి పైరవీలు నడవడం లేదనే దురుద్దేశంతో ఆయనపై ఆరోపణలు చేస్తున్నారు.**

*- కె.శంకర్, అడ్వకేట్, జనగామ*



(ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా)

పోరాటాల పురిటి గడ్డ జనగామ అంటే రాష్ట్రంలోనే ఓ ప్రత్యేక.. ఇక్కడ ఎప్పుడూ ఏదో ఒక హాట్ టాపిక్ కొనసాగుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాశంగా మారుతుంది. ఈ క్రమంలో ఈ సారి జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పనితీరు హాట్ టాపిక్ మారింది. ఆయన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి. అయినా వాటిని పట్టించుకోకుండా కలెక్టర్ తన శైలిలో ముందుకు సాగుతూ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. అయితే కలెక్టర్ పాలన పరంగా తీసుకున్న కొన్ని నిర్ణయాలు కొందరికి ఇబ్బందులు కలిగించడంతో కొందరు వ్యక్తులు దానిని ఆసరా తీసుకుని కలెక్టర్ బాధిత సంఘం అంటూ ఓ కమిటీ వేశారు. ఆ కమిటీకి హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ కన్వీనర్‌గా ఎన్నుకుని సందీప్ కుమార్ ఝాపై తిరుబాటు దిగడం జిల్లాలో కలకలం రేపింది.

### ఫిర్యాదులు.. పోస్టులు..

కలెక్టర్ బాధిత సంఘం పేరుతో హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ గత కొన్ని రోజులుగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝాపై ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా వాటిని సోషల్ మీడియా వేదికగా వీడియోలో పోస్టులు చేస్తూ హల్ చల్ చేశారు. అయితే ఆ పోస్టులతో వారికి ఎంతవరకు లాభం చేకూరిందో ఏమో గాని అనూహ్యంగా కలెక్టర్ కు మాత్రం మరింత క్రేజ్ పెరిగినట్టయ్యింది. ఇక ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి రూపు రేఖలు పూర్తిగా మార్చేశారు. అర్జీదారులకు ప్రధాన్యత ఇస్తూ కలెక్టర్ తీసుకున్న చర్యలు అంతా ఫిదా అయ్యారు. అర్జీల పరిష్కారంలో కూడా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. అలా జనానికి దగ్గరైన కలెక్టర్‌పై కొందరు స్వార్థం కోసం చేస్తున్న ఆరోపణలను ఆయన తిప్పి కొట్టకపోయినా జనం ఊరుకోవడం లేదు. 'పైరవీలను పక్కన పెట్టి పాదర్శకమైన పాలన అందిస్తున్న కలెక్టర్‌ను కాపాడుకుంటాం..' అంటూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.









# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండల కేంద్రంలో మండలగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా సాగుతుండటంపై రైతులు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడానికి కేవలం వారం రోజుల సమయం మాత్రమే ఉన్నప్పటికీ, ఇప్పటివరకు 30 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం దారుణమన్నారు. ధాన్యం సేకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతుల పట్ల అస్సలు చిత్తశుద్ధి లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మండలగూడెం గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల బాలకృష్ణ, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తోట నరేష్, వార్డు మెంబర్ గాదె ఉపేందర్, పంతుల జయరాం, బొల్ల అఖిల్, పర్శ సత్యనారాయణ, బత్తుల మల్లమ్మ, గుజ్జుల సత్యనారాయణ, ద్యాగల ఎల్లయ్య, చింతకాయల శేఖర్, గాదె సిద్దెంకి సురేష్, కొత్తపల్లి వేణు, చింతకాయల నరేష్, చింతకాయల ప్రశాంత్, బత్తిని సతీష్, ద్యాగల పర్శరాములు, కనకరాజు, పల్లపు మల్లయ్య , రైతులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా చేరాలి

**జనగామ, మన చౌరాస్తా :** సమాజంలో సేవా భావం ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీ పురుషులు అనే తేడా లేకుండా ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగులు అందరూ సభ్యులుగా చేరాలని రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా. డి లవకుమార్ రెడ్డి కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ లో కొత్త సభ్యులను చేర్పించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా మే 15 నుండి జూన్ 15 వరకు కొనసాగుతున్న క్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం గురువారం సాయంత్రం ప్రనామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో జరిగింది. చైర్మన్ డా డి లవకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు జిల్లా లోని వివిధ సంస్థలు వ్యక్తులను ప్రోత్సహించి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా చేర్పించాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయులు సభ్యులుగా చేరాలని కోరుతు తీర్మానించారు. ప్రత్యేకించి రెవెన్యూ అధికారులు మిగతా శాఖల ఉద్యోగులను రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా చేర్పించాలని కోరారు. సమావేశంలో కార్యదర్శి కన్న పరశురాములు, కోశాధికారి కురెముల యాదగిరి, డా. సి హెచ్ రాజమౌళి, డా. ఎల్. లక్ష్మీనారాయణ నాయక్, డా పుట్ట సత్యం, ఫజ్జూరి గోపయ్య, కృష్ణ జీవన్ బజాజ్, పేర్వారం ప్రభాకర్, జి. క్యాథరిన్, రజినీ తదితరులు పాల్గొన్నారు. సభ్యత్వ ఫారాలు కలెక్టరేట్ లోనీ నోడల్ అధికారి ఎంప్లాయిమెంట్ / లేబర్ ఆఫీసర్ కుమారస్వామి దగ్గర అలాగే వయోవృద్ధుల డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు దగ్గర లభిస్తాయని తెలిపారు. ప్రతిరోజూ ఆన్ లైన్ లో అప్లోడ్ చేస్తున్నామని, అప్లోడ్ చేయగానే సభ్యుని సెల్ నంబరు కు గుర్తింపు కార్డు ఆన్ లైన్ లో వస్తుందని తెలిపారు.

### డే కేర్ సెంటర్ సేవలు ఉపయోగించుకోవాలి

జనగామ జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రణామ్



వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా. డి. లవకుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 18 న జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా ప్రెసిడెంట్ సందీప్ కుమార్ ఝా ఐ ఏ ఎస్ ప్రారంభించిన ఈ డే కేర్ సెంటర్ లో టేబుల్ టెన్నిస్, క్యారమ్ బోర్డు, చెస్ తదితర ఆటలతో పాటు వార్తా పత్రికలు, మ్యాగజైన్స్, ఆధ్యాత్మిక, సామాజిక, చారిత్రక అంశాలకు చెందిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని డా. లవకుమార్ రెడ్డి తెలిపారు. ఇంకా చల్లటి మంచి నీరు సౌకర్యం తో పాటు కలర్ టి వి అందుబాటులో ఉంటాయనీ, అలాగే డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి కన్న పరశురాములు, ఎం. టి. ఎస్. వీరబాలరాజు ప్రతి రోజు అందుబాటులో ఉంటారని తెలిపారు. జూన్ నెల నుండి ఆరోగ్య పరీక్షా శిబిరం, విభిన్న అంశాల పై అవగాహన సదస్సులు, జాతీయ పర్వదినాల సందర్భంగా డే కేర్ సెంటర్ సభ్యుల కోసం ప్రత్యేక క్రీడోత్సవాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రోజు డే కేర్ సెంటర్ కు రావాలని ఆసక్తి ఉన్న వారు సూపరింటెండెంట్ కన్న పరశురాములు 9396723272 నెంబర్ కు కాల్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రస్తుతం మన సెంటర్ పరిధి 50 మంది సభ్యులవరకే కావున ఆసక్తి గల వయోవృద్ధులు వెంటనే తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించండి

## వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్



**వరంగల్, మన చౌరాస్తా :** చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ,సాధరణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించే రౌడీ షీటర్ల పట్ల అణిచివేత ధోరణీతో వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. నెల నేర సమీక్షా సమావేశంలో భాగంగా కిట్స్ కళాశాలలో శుక్రవారం వరంగల్ పోలీస్ కమషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రౌడీ షీటర్లకు నిర్వహించే కౌన్సిలింగ్‌లో వంద శాతం రౌడీ షీటర్లు అందరు హజరు కావాలని,ప్రతి నెల ఒకమారు స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారిని తనఖీ చేయాల్సి వుంటుంది. ఇదే సందర్బంగా వారి స్థితిగతులపై కుడా ఆరా తీయాలని,తనిఖీ సమయాల్లో లేని రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను సేకరించాలని.నేరాల నియంత్రణలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి సమయాల్లో బెల్ట్ షాపులను మూయించాలని,అలా చేయకుంటే వారిపై కేసులు నమోదు చేయడం లేదా బైండోర్ చేయాలని,ముఖ్యంగా నిర్ణీత సమయాల్లో షాపులను మూయించాల్సిన బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారిపై వుందని,రాత్రి సమయాల్లో అధికంగా రద్దీ ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని,ఇకపై రాత్రి సమయాల్లో ఎవరైన రోడ్లపై జన్మదిన వేడుకలు జరుపుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,చోరీల కట్టడికై ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇండ్లతో పాటు ఇతర వ్యాపార సంస్థల్లో పనులు చేసే వారి వివరాలతో పాటు హస్టల్స్ నిర్వహణకు సంబందించిన వివరాలు సైతం స్థానిక పోలీసులు సేకరించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించాను.అధికారుల పనతీరుపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తప్పని సరిగా ఉదయం 9 గంటల నుండి ప్రజలకు అందుబాటులో వుండాలని,నేరస్థుల అరెస్టు విషయంలో అధికారులు నిర్లష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని,ద్విచక్ర వాహనాల చోరీ అయితే వెంటనే దానిపై కేసు నమోదు చేయాలని,క్షేత్ర స్థాయిలో పెట్రొలింగ్ వాహనాల పనితీరును అధికారులు సమీక్షా జరపాలని,మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.అనంతరం పెండింగ్ కేసులు,నేరస్తుల అరెస్టు,కేసుల్లో కోనసాగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు,నేర నియంత్రణకై స్టేషన్ పరిధిలో తీసుకుంటున్న చర్యలతో పాటు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకుగా అధికారులు చేట్టిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. సమావేశంలో డీసీపీలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్ రావు, బాల స్వామి, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.



# కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- రవాణాకు మరిన్ని అదనపు వాహనాలను కేటాయించాలి
- కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాకు అదనంగా ట్రాక్టర్లు, లారీలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ధాన్యం రవాణా, కొనుగోళ్ల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి కేంద్రంలో అవసరమైన వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు ఆలస్యం కాకుండా, ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. లక్ష్యాల వారీగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, డీఏఓ అంబికా సోనీ, రవాణా శాఖ ఏఎంవీఐ మహేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఊర చెరువు పూడికతీత పనులు ప్రారంభం

**వరంగల్, మన చౌరాస్తా :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపూర్‌లోని ఊర చెరువు సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పూడికతీత పనులను స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు చెరువు సామర్థ్యం పెరిగి వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో గోపాలపూర్ పరిసర ప్రాంతాల్లో ఎదురయ్యే వరద ముంపు సమస్యలను తగ్గించేందుకు ఈ పూడికతీత పనులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బంజారాల మహాసభను సక్సెస్ చేయండి

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** బంజారా జాతిని షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వచ్చే నెల 18వ తేదీన నిర్వహించనున్న మహాసభ విజయవంతానికి సంబంధించిన ఏర్పాట్లపై జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి సమావేశం, విలేకరుల సమావేశం నిర్వహించారు. లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్చార్జి కొర్ర రాజేందర్ నాయక్ సమక్షంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు జయసింగ్ రాథోడ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1976 సంవత్సరంలో బంజారా జాతిని గిరిజన జాబితాలో చేర్చడం అనేది జాతి పెద్దలు, మహానేతలు చేసిన చారిత్రాత్మక పోరాట ఫలితమని పేర్కొన్నారు. ముఖ్యంగా రవీందర్ నాయక్ వంటి మహానేతలు, మరెందరో గిరిజన బంజారా నాయకుల త్యాగాలు, ఉద్యమాల వల్లే ఈరోజు బంజారా సమాజం రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తోందని తెలిపారు. జాతి కోసం పోరాడిన నాయకుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి బంజారా బిడ్డ బాధ్యతని అన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి బంజారా జాతిని ఉపయోగించుకుంటున్నప్పటికీ, జాతి అభివృద్ధి, హక్కుల పరిరక్షణ విషయంలో సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్చార్జి కొర్ర రాజేందర్ నాయక్ , రాష్ట్ర నాయకుడు లంబాడీ హక్కుల పోరాట సమితి బానోతు భిక్షపతి నాయక్, జిల్లా నాయకులు గుగులోతు కొమురెల్లి నాయక్, భూక్య హుస్సేన్ నాయక్, మండల అధ్యక్షుడు మాల్యా నాయక్, సర్పంచులు శ్రీను నాయక్, పద్మ మోతిలాల్ నాయక్, మండల నాయకుడు జాను నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి మండల ఇన్చార్జి భాస్కర్ నాయక్, హరికృష్ణ నాయక్, మోతిలాల్ నాయక్, రాజు నాయక్, మహేందర్ నాయక్, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సురక్షిత మాతృత్వానికి సమయానుకూల సేవలు అందించాలి

**జనగామ, మన చౌరాస్తా :** సురక్షిత మాతృత్వానికి సమయానుకూల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ వారోత్సవాల కింద ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ (బలమైన బాల్యానికి 1000 మెట్లు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీడబ్ల్యూఓ బెన్షాలోంతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భిణుల ఆరోగ్య పరిరక్షణ కోసం ముందస్తు నమోదు, క్రమబద్ధమైన ఏఎన్‌సీ (Antenatal Care) పరీక్షలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పర్యవేక్షించేందుకు ప్రారంభ దశ నుంచే నమోదు ప్రక్రియను ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు.



మొదటి పరీక్ష గర్భధారణ 12 వారాల లోపు, రెండో పరీక్ష 14 నుంచి 26 వారాల మధ్య, మూడో పరీక్ష 28 నుంచి 34 వారాల మధ్య, నాలుగో పరీక్ష 36 వారాల తర్వాత నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మహిళా సంక్షేమ వారోత్సవాల కింద ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ (బలమైన బాల్యానికి 1000 మెట్లు) పోస్టర్లను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీడీపీఓలు మనమ్మ, విజయ చంద్రిక, శోభా రాణి, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గర్భిణీ మహిళలు, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

# అంచనాలు పెంచుతున్న 'పెద్ది'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈక్రమంలోనే తాజాగా ఈ సినిమా ఓవర్సీస్ సెన్సార్ టాక్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. దుబాయ్‌లో ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. సినిమా ప్రారంభం నుంచే ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్తుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రీ-ఇంటర్వెల్ సీన్స్ నుంచి సినిమా వేరే లెవెల్‌కు చేరుకుంటుందని టాక్. ఫస్టాఫ్‌లో వచ్చే కొన్ని కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్, సీనియర్ నటుడు జగపతిబాబుల మధ్య వచ్చే సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయట. వీరిద్దరి నటనను ప్రేక్షకులు లైఫ్ లాంగ్ గుర్తుపెట్టుకునేలా బుచ్చిబాబు డిజైన్ చేశారని ఇన్సైడ్ టాక్.ఇక ప్రీ ఇంటర్వెల్ నుంచి క్లైమాక్స్ వరకు 'పెద్ది' మూవీ ప్రేక్షకులను ఎమోషనల్ రైడ్‌కు గురి చేస్తుందని సమాచారం. రామ్ చరణ్ తన కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్‌తో ఆడియెన్స్‌ను కంటతడి పెట్టించబోతున్నారట. దర్శకుడు బుచ్చిబాబు సన టేకింగ్, కథను నడిపించిన తీరు థియేటర్లలో ప్రతి ఒక్కరిని కట్టిపడేస్తుందని అంటున్నారు. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో ఇంతటి పవర్‌ఫుల్ ఎమోషనల్ క్లైమాక్స్ రాలేదనే రేంజ్‌లో దుబాయ్ టాక్ వినిపిస్తోంది. ఒక స్టార్ హీరో అయి ఉండి రామ్ చరణ్ ఇంతటి ఇంటెన్స్ ఎమోషనల్ కథను ఒప్పుకోవడం నిజంగా ఒక పెద్ద సాహసమనే చెప్పాలి. సినిమా మొత్తానికి సెకండాఫ్‌లోని చివరి 45 నిమిషాలు అతిపెద్ద ఆసెట్‌గా నిలవబోతున్నట్లు తెలుస్తోంది. క్లైమాక్స్‌కు ముందు వచ్చే ఈ సీన్స్ మరియు ఆ తర్వాత వచ్చే ఊహించని ట్విస్ట్ తెలుగు చిత్ర పరిశ్రమలోనే ఒక సంచలనంగా మారుతుందని గట్టిగా వినిపిస్తోంది.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**